పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ ఆర్

మొక్కలను నాటుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు 4: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి రక్షించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 వేల మొక్కలను నాటే కార్యక్రమంలో భాగంగా వైష్ణవి ఫుడ్ ప్రొడక్ట్స్ ఆధ్వర్యంలోఆదివారం 250 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. అసోసియేషన్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముల్కలకాల్వ నుంచి నీటి విడుదల

మిర్యాలగూడ : మండలంలోని వజీరాబాద్, ముల్కలకాల్వ కాల్వల నుంచి నీటిని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న అన్ని ఇబ్బందులను పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడు రైతులకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

రాత్రి 12 గంటల వరకు హోటళ్లకు అనుమతి ఇవ్వాలని వినతి

మిర్యాలగూడటౌన్ : పట్టణ, బైపాస్ రోడ్ల వెంట హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, ఫుడ్ కోర్టులను రాత్రి 12గంటల వరకు తెరిచి ఉంచేలా వెసులుబాటు కల్పించాలని కోరుతూ పట్టణంలోని వ్యాపారులు ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మోసిన్, జలగం, వసంత్, వి.మధు, కె.పాపయ్య, చింటూయాదవ్, రుషికేశ్, సుబ్రహ్మణ్యం, అశోక్, సతీశ్,బాబా,మురుజా పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానానికి కృషి చేస్తా

సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణకు కృషిచేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక ఎంవీఆర్ ఫంక్షన్ హాల్‌లో సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన సీపీఎస్ కుటుంబాలకు ఆర్థికసాయం అందజేసే కార్యక్రమానికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి , సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ నూతన పింఛన్ విధానం వల్ల వృద్ధాప్యంలో పింఛన్ సౌకర్యం లేక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మరణించిన విశ్రాంత సీపీఎస్ ఒకేషనల్ టీచర్ ఎద్దు ఉపేంద్ర కుటుంబానికి రూ. 3 లక్షలు అందజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి ఈడిగె నరేశ్ గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు కుర్చీల బహూకరణ

ఎస్ఐ సైదులుకు కుర్చీలు అందజేస్తున్న దాతలు రామకృష్ణ, మహేశ్

శాలిగౌరారం, ఆగస్టు 4 :మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ 10, శాలిగౌరారానికి చెందిన సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ గంట మహేశ్ 6 కుర్చీలను మొత్తం 16 కుర్చీలను ఆదివారం బహూకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సైదులు మాట్లాడుతూ దాతలు ముమ్ముందు ప్రజల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వడ్లకొండ పరమేశ్ గౌడ్, బండపెల్లి కొమరయ్యగౌడ్, చామల జయపాల్‌రెడ్డి, జోగు సైదమ్మాత్రీనివాస్, మామిడి రమేశ్, మామిడిపెల్లి ప్రశాంత్, బట్ట శ్రీను, బొల్లికొండ గణేశ్, బొల్లెపెల్లి నాగరాజు, రాజు ఉన్నారు.

మట్టికుప్పలు తొలగించరూ..

కొండమల్లేపల్లి : హైదరాబాద్ రోడ్డుపై నిర్లక్ష్యంగా వదిలేసిన మట్టి కుప్ప

కొండమల్లేపల్లి, ఆగస్టు 3 : మండల కేంద్రంలో హైదరాబాద్–నాగార్జున సాగర్ జాతీయ రహదారిపై 9 నెలల క్రితం డివైడర్ల మధ్య స్తంభాలు ఏర్పాటు కోసం గుంతలు తీశారు. డబుల్ బెడ్రూం ఇండ్ల క్రాస్ రోడ్డు నుంచి పోలీస్ స్టేషన్ వరకు దాదాపుగా 25 నుంచి 30 గుంతలు తీసి సెంట్రల్ లైటింగ్ కోసం స్తంభాలు ఏర్పాటు చేశారు. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో రోడ్డుపై వేసిన మట్టిని తొలగించక పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మట్టిలో జారి పడి వాహనాదారులు గాయాలపాలైన కాళ్లు, చేతులు విరిగిన ఘటనలు ఉన్నాయి. సంబంధిత అధికారులు, స్పందించి రోడ్డుపై ఇబ్బందిగా ఉన్న మట్టి కుప్పలను తొలగించాలని వాహనాదారులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

చెరువులు నిండేదెలా ..?

- వ్యవసాయ అవసరాలకు నీటిని మళ్లిస్తున్న రైతులు
- తూమును అడ్డగించి తరలింపు
- కలెక్టర్ ఆదేశాలు బే ఖాతర్...
- పర్యవేక్షణ పట్టని ఐబీ అధికారులు

లక్ష్మీనగర్ వద్ద నిడమనూరు చెరువులోకి వచ్చే నీటికి అడ్డు వేసిన దృశ్యం

నిడమనూరు, ఆగస్టు 4 : జిల్లాలోని చెరువులను నింపేందుకు ప్రభుత్వం నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ నీటిని రైతాంగం వ్యవసాయ అవసరాలకు మళ్లీస్తున్నది. నిడమనూరు నల్లచౌట చెరువును నింపేందుకు ఫీడర్ చానల్ లేని కారణంగా దశాబ్దాలుగా ఎడమ కాల్వ తూము నుంచి పంట కాల్వ ద్వారా చెరువును నింపుతుంటారు. ఇటీవల తాగు నీటి అవసరాల నేపథ్యంలో ఎడమ కాల్వ ద్వారా చెరువులను నింపేందుకు నీటిని ప్రభుత్వం విడుదల చేసింది. కలెక్టర్ నారాయణ రెడ్డి శనివారం వ్యవసాయ అవసరాలకు నీటిని మళ్లించొద్దని, అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అయినా నిడమనూరు శివారులోని లక్ష్మీనగర్ వద్ద పంట కాల్వకు అడ్డు వేసి రైతులు వ్యవసాయ అవసరాలకు మళ్లించారు. దాంతో రెండ్రోజులుగా నిడమనూరు చెరువుకు చుక్క నీరు చేరలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులో చేరిన నీటిని సైతం చెరువు ఆయకట్టు రైతులు తరలించుకుపోతున్న కారణంగా నీరు లేక బోసి పోతుంది. సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు పర్యవేక్షణ పట్టక పోగా విధుల్లో అందుబాటులో లేని కారణంగా నీటి దుర్వినియోగం యథేచ్ఛగా సాగుతున్నందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కలెక్టర్ నీటి మళ్లింపు పై దృష్టి సారించి చెరువు నింపేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై నీటి పారుదల శాఖ డీఈఈ శ్రీనివాస్ వివరణ కోసం ఫోన్‌లో ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

నిడమనూరు చెరువుకు ఎగువన వ్యవసాయ పొలాలకు మళ్లించిన ఎడమ కాల్వ నీరు

నేడు చిట్యాలకు మండలి చైర్మన్ గుత్తా రాక

చిట్యాల, ఆగస్టు 4 : స్వచ్ఛదనం –పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం చిట్యాలలో నిర్వహించే కార్యక్రమానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొంటారని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చినమల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బదిలీపై వెళ్తున్న వైద్య సిబ్బందికి సన్మానం

నార్కట్‌పల్లి ఆగస్టు 4: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బదిలీపై వెళ్తున్న వైద్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోవైద్యురా లు అరుంధతి వైద్యాధికారి శ్రీహరి, సుజాత, వెంకటమ్మ, మధుసూదన్, శ్రీరాములు పాల్గొన్నారు.

కాళికామాత ఆలయంలో పూజలు

నకిరేకల్, ఆగస్టు 4 : ఆషాఢమాసం చివరి అమావాస్య సందర్భంగా పట్టణంలోని స్వయంభూ కాళికా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజామునుంచి అమ్మవారి దర్శనానికి అధికసంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్, పూజారి సాయిరాం పాల్గొన్నారు.

బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా గంగాధర్

మిర్యాలగూడ, ఆగస్టు 4: బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలానికి చెందిన ఎర్రబెల్లి గంగాధర్‌ను నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆదివారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ తన పోరాటాలను గుర్తించి తనను సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు. తన నియామకానికి కృషి చేసిన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

లిటిల్‌సోల్జర్స్ చేయూత

హైదరాబాద్‌లో బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు

నకిరేకల్/ కొండమల్లేపల్లి ఆగస్టు 4 : కొండమల్లేపల్లి మండలం కొత్త బావి గ్రామానికి చెందిన దోమల సత్తయ్య, పద్మ దంపతులకు ముగ్గురు ఆడపిల్లలు. 13 ఏళ్ల క్రితం సత్తయ్య మరణించాడు. కొన్ని రోజుల క్రితం తల్లి పద్మ మరణించింది. ఉన్న పెద్ద దిక్కు అయిన నానమ్మ పక్షవాతంతో బాధపడుతున్నది. వారిది నిరుపేద కుటుంబం. ముగ్గురు ఆడపిల్లలు. కుటుంబ భారం మొత్తం పెద్ద కూతురుపై పడింది. ఈ నేపథ్యంలో నకిరేకల్‌కు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు హైదరాబాద్ కొత్తపేటలో ఉంటున్న పెద్ద కూతురు పార్వతమ్మకి రూ.15,200 వేలు అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేశ్, ప్రతినిధులు బండారి రాజు, కాసర్ల నరేశ్, బోడకుంటి శ్రీనివాస్, రవ్వ వెంకటేశ్ పాల్గొన్నారు.

ఏఈఈ పోస్టులకు ఎంపిక

చైతన్య.

గ్రీష్మారాణి

అజయ్‌కుమార్

త్రిపురారం, ఆగస్టు 4: మండలంలోని మర్రిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని పలుగు గ్రామానికి చెందిన చిలుక చైతన్య టీజీపీఎస్‌సీ నిర్వహించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ ఫలితాల్లో కొలువు సాధించారు. చైతన్య తండ్రి వ్యవసాయం చేస్తూ తల్లి అంగన్‌వాడి టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇద్దరు కుమార్తెల్లో చిన్న కుమార్తె అయిన చైతన్య ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. చైతన్యకు ఉద్యోగం రావడంతో గ్రామస్థులు, స్నేహితులు చైతన్యను అభినందించారు.

- శాలిగౌరారం : మండలంలోని ఎన్‌జీ కొత్తపల్లి గ్రామానికి చెందిన పులిమామిడి గ్రీష్మారాణి ఇరిగేషన్ విభాగంలో ఏఈఈగా ఎంపికైంది. గ్రీష్మారాణి తల్లిదండ్రులు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే.
- నార్కట్‌పల్లి : మండలంలోని ఏపీ లింగోటం గ్రామానికి చెందిన గంజి యాదగిరి, రాధ దంపతుల కుమారుడు అజయ్ కుమార్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్(రోడ్లు భవనాలు) ఏఈఈగా ఎంపికయ్యారు. అజయ్‌కుమార్ ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజినీరింగ్ పూర్తి చేశారు.

సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే వీరేశానికి వినతి


చిట్యాల: ఎమ్మెల్యే వీరేశానికి వినతిపత్రం అందిస్తున్న శేఖర్

చిట్యాల, ఆగస్టు 4 : చిట్యాల మున్సిపాలిటీలోని 10 వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ వార్డు కౌన్సిలర్ సిలివేరు మౌనికాశేఖర్ ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశానికి వినతిపత్రం అందజేశారు. అసంపూర్తిగా నిలిచిపోయిన పనులకు నిధులను మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు శేఖర్ తెలిపారు. కార్యక్రమంలో దాసరి వెంకన్న, గూడ శ్రీకాంత్, ఈసం రాజు, కమ్మరి రవి, ముద్దగోని భిక్షం, కాచం జగదీశ్ పాల్గొన్నారు.

ఎల్ ఓసీ అందజేత

కట్టంగూర్ :మండలంలోని ఈదులూరు గ్రామానికి చెందిన పి.నర్సమ్మకు మంజూరైన రూ.1.50 లక్షల ఎల్ఓసీని ఆదివారం నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐతగోని నారాయణ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

నకిరేకల్ : బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, ఆగస్టు 4 : మండలంలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చిట్టిమల్ల రామలింగయ్య తండ్రి భిక్షమయ్య ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య భిక్షమయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రామలింగయ్యను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆయన వెంట పీఏసీఎస్ మాజీ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు ఉన్నారు.

సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు 4 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. పట్టణంలో ఆదివారం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ యాక్ట్‌ను రద్దు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం ఉద్యోగులకు, ప్రభుత్వానికి నష్టం కలిగిస్తుందని, కమిటీల పేరుతో ఆలస్యం చేయకుండా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి.వెంకటేశం, శ్రీనివాసచారి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

'అంకిత భావంతో పనిచేసినప్పుడే గుర్తింపు'

పదోన్నతి పొందిన యాదవ ఉద్యోగ, ఉపాధ్యాయులను సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు.

మిర్యాలగూడ, ఆగస్టు 4: అంకిత భావంతో ఉద్యోగులు పనిచేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్నాల వెంకన్నయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని యాదవ సంఘం భవనంలో పదోన్నతి పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులు చిమట మదార్, కొండ లింగయ్య, పసుల కాశీ, మల్లయ్య, కుర్ర భిక్షం, సాయిబాబా, నాగరాజు, సైదమ్మ, నాగేంద్రను శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులుగుడిపాటి కోటయ్య, కట్టెబోయిన శ్రీనివాస్, పొదిల వెంకన్న, పుట్టపాక శ్రీనివాస్, అర్వ అశోక్, డొంకల వెంకటేశ్వర్లు, పిన్నిబోయిన శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడిగా శేఖర్

బొడ్రాయిబజార్, ఆగస్టు 4 : సూర్యాపేట పట్టణ ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొక్కు శేఖర్ ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక జీవీవీ ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన అసోసి యేషన్ ఎన్నికల్లో ఫొటో గ్రాఫర్లు ఓరుగంటి రామ్మూర్తి, కొక్కు శేఖర్ రెండు ప్యానన్లుగా పోటీపడ్డారు. మొత్తం 230 ఓట్లు పోల్ కాగా ఓరుగంటి రామ్మూర్తి ప్యానల్‌కు 110, కొక్కుల శేఖర్ ప్యానల్‌కు 120 ఓట్లు పోలయ్యాయి. దాంతో అధ్యక్షుడిగా కొక్కుల శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కూకుట్ల శంకర్, కోశాధికారిగా రాపర్తి మహేశ్ గెలుపొందినట్లు ఎన్నికల కమిటీ ప్రకటించింది. కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు కూకుట్ల లాలు, రాష్ట్ర కార్యదర్శి గునగంటి సురేశ్, నాయకులు సిద్ది శ్రీకాంత్, హరినాథ్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలు సీజ్

కోదాడ రూరల్, ఆగస్టు4 : ఆంధ్రా నుంచి తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు లారీలను శనివారం రాత్రి రూరల్ పోలీసులు పట్టుకున్నారు. మండల పరిధిలోని చిమిర్యాల, రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీ చేపట్టగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీలను గుర్తించి పట్టుకున్నారు. లారీలను సీజ్ చేసి డ్రైవర్లు, లారీ యజమానులపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ఎం.అనిల్‌రెడ్డి తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరెత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638

ప్రభుత్వ ఉపాధ్యాయుడు గంగయ్యకు పలువురి నివాళి

పాలకవీడు, ఆగస్టు 4 : గుండెపోటుతో మృతి చెందిన మండలంలోని సజ్జాపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు యరగొర్ల గంగయ్య(41) అంత్యక్రియలు ఆదివారం స్వగ్రామంలో నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, స్నేహితులు అధిక సంఖ్యలో తరలివచ్చి గంగయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పాలకవీడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇంజమూరి కాటయ్య గంగయ్య కుటుంబ సభ్యులకు రూ.20 వేలు అందించారు. నివాళులర్పించిన వారిలో పీఆర్‌టీయూ, యూటీఎఫ్ నాయకులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, అనిల్‌కుమార్, వెంకటరెడ్డి, దీప్లానాయక్ ఉన్నారు.

సీఎం మీటింగ్‌కు రావాలని ఒత్తిడి తెచ్చారు

సీఎం మీటింగ్ హాజరు కావాలని అధికారులు తమపై తీవ్ర ఒత్తిడి చేశారని గంగయ్య అంత్యక్రియలకు హాజరైన పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు, గెజిటెడ్ హెచ్ ఎంలు తెలిపారు. రిటైర్మెంట్‌కు దగ్గరగా ఉన్న, అనారోగ్యంతో బాధపడే ఉపాధ్యాయులను సైతం వదిలి పెట్టలేదని, హైదరాబాద్ నుంచి పోలీసు కమాండ్ కంట్రోల్ నుంచి ప్రతి నిమిషానికి ఆదేశాలు వచ్చాయని, సూర్యాపేట కలెక్టర్ సైతం ఒత్తిడి చేశారని వాపోయారు. ప్రమోషన్లు అనేవి తమకు ఉద్యోగ సమయంలో లభించే హక్కు అని, అదేదో ప్రభుత్వ దయతో తమకు ఇచ్చినట్లు ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరించిందని వాపోయారు.

పెరిక కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి

- పెరిక సంఘం రాష్ట్ర నాయకులు

సమావేశంలో పాల్గొన్న సంఘం నాయకులు

కోదాడటౌన్, ఆగస్టు 4 : పెరిక కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని సంఘం రాష్ట్ర నాయకులు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పెరిక సంఘం భవనంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. పెరిక సంఘాన్ని గ్రామస్థాయి నుంచి బలోపేత చేసేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం పెరిక హాస్టల్, పెరిక కల్యాణ మండపం కొత్త కమిటీ ఎన్నికపై చర్చించారు. వచ్చే నెల 8న కొత్త కమిటీ ఎన్నిక జరుగుతుందని, అప్పటి వరకు పాత కమిటీ కొనసాగుతుందని ప్రకటించారు. పెరిక కల్యాణ మండపం నిర్మాణ దాత తీపిరిశెట్టి సూరయ్య మృతికి సంతాపం తెలిపారు. సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు జుట్టుకొండ బసవయ్య, అంగిరేకుల నాగార్జున, కందుల కోటేశ్వరరావు, వనపర్తి లక్ష్మీనారాయణ, దొంగరి వెంకటేశ్వర్లు, సుంకరి అజయ్‌కుమార్, పుల్లూరి అచ్చయ్య, రామినేని శ్రీనివాస్, హుస్సేనాబాద్ రాజేశ్, బొలిశెట్టి కృష్ణయ్య, పత్తిపాక జనార్దన్, తొగరు రమేశ్ పాల్గొన్నారు.

తిరుమలగిరిలో బస్‌డిపో ఏర్పాటు చేయాలి

- బస్‌డిపో సాధన సమితి కన్వీనర్ లింగయ్య

తిరుమలగిరి, ఆగస్టు 4 : తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని బస్ డిపో సాధన సమితి కన్వీనర్ కడెం లింగయ్య అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో బస్ డిపో సాధన సమితి కన్వీనర్‌గా కడెం లింగయ్యతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. తిరుమలగిరిలో బస్‌డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పర్యటన

కోదాడ రూరల్, ఆగస్టు 4: రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం కోదాడ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్లో నిర్వహించే లారీ ఓనర్స్ అసోసియేషన్ 50వ వార్షికోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొంటారని, 2 గంటలకు స్థానిక కాశీనాథం ఫంక్షన్‌హాల్లో కోదాడ, హుజూర్‌నగర్ నియోజక వర్గాల్లోని ఎత్తిపోత పథకాలపై, 4 గంటలకు ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ పనులపై, 5గంటలకు డీఎంఎఫ్‌టీ పనులపై 5.30 గంటలకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడిగా లక్ష్మణ్

బొడ్రాయిబజార్, ఆగస్టు 4 : ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడిగా సూర్యాపేటకు చెందిన పల్లేటి లక్ష్మణ్‌మాదిగ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుప్రభాత్ హోటల్లో నిర్వహించిన రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో లక్ష్మణ్ మాదిగను ఎన్నుకొని అతడికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ నియామకపత్రం అందించారు.

రోడ్ల నిర్మాణానికి రూ.232.90కోట్లు మంజూరు

- జీవో విడుదల చేస